# ఈ గీత దాటి రాకు

రచన:
'మహేశ్వర్'

పర్ణశాల: సీత లోపల పనులు చక్కబెట్టుకుంటూంది. లక్ష్మణుడు ఇవతల పచారు చేస్తూంటాడు.

"హా లక్ష్మణా!" అన్న కేక వినబడుతుంది.

సీత బైటికొచ్చి:

"మీఅన్న కేదో ఆపద! ఆ కేక నీకే—లక్ష్మణా!"

"వెర్రితల్లీ! నిప్పుకి చెదలట్టటం—మా అన్నకి ఆపద రావటం!!"

"అలా కాదు! ఆ కేకలో అపాయతత్వం...!"

"వెర్రితనం!"

"నీకు వెళ్ళటానికి బద్ధకం!"

"కాదొదినా! అన్నకే ఆపదారాదు—నా మాట నమ్ము!"

"మహాజ్ఞానికం చూసినవాడిలా మాట్లాడుతున్నావ్ ముందు కదలవేం?"

"అగత్యం లేదు!"

"మాటలు మిగలటమేనా, వెళ్లి మీఅన్నగారికి సహాయపట్టం అనేది ఉందా?"

"అరాంగి వైయుండి అన్న శక్తి సామర్థ్యాలు తెలుసుకోన లేవైతివి!"

"కదలనన్న మాట?"

"నిన్ను విడిచి వెళ్ళరాదని అన్న గారి ఆజ్ఞ!"

"ఒంటరిగా ఉన్న నన్ను వాంఛిస్తున్నావ్!!"

"రామ—రామ! నీ హృదయంలో ఆ తుచ్ఛపు భావం ఎందుకు ప్రవేశించింది?"

"మరి నీ వైఖరి?"

"వదినా! నువ్వు నాకు మాతృసమానురాలివి—నీ మనసులో ఆ చెడుకోరిక ప్రవేశపెట్టి హృదయాన్ని కల్మషం చేసుకున్నావ్!"

"భార్య నొదిలి ప్రవాసంలో ఉన్నవాడివి—ఒంటరిగా నేనున్నాను—నీమనసు వెర్రెత్తకపోతే... కదలవేం?"

"ఎంత అవివేకం వదినా! నేను భార్యకి దూరంగా ఉన్నా నిగ్రహశక్తి కలవాణ్ణి—కాని పతిచింతనుండే: నీ హృదయంలో పరపురుష వాంఛ జనిస్తోంది—లేక నేను నిన్ను చేరబోతానని భీతి నీ కెందుకు కలగాలి?"

"నీ భక్తి కి అపారమైనది—మెచ్చేను—వెళ్ళు మీ అన్నకి సహాయపడు—"

"వదినా—నువ్వు అందంగా ఉండటం అడివిలో ఉన్నాము ప్పే—నిన్ను కట్టుకుని అన్న ఏం సుఖపడుతున్నాడు—ఎప్పుడు ఏ రాక్షసుడు ఎత్తుకుపోతాడో అని బెంగ—అందుకే నిన్నొదిలి నే వెళ్ళటానికి వీల్లేదు—"

"మరి మీ అన్నగార్ని మాత్రం రాక్షసమ్మాయిలు మోహించటం లే? మరి శూర్పణఖ అలా ఒళ్ళువిరుచుకు మీద పడిం దెందుకు?"

"దానికి తగిన శాస్తి జరిగిందిగా—ఇదుగో—నీ పోరు—నిందలు పళ్ళేక అన్నకోసం వెళుతున్నాను—ఈ గిరిమాత్రం దాటి ఇవతలకి రాకు—"

"అబ్బ—భర్తకన్న ఎక్కువగా ఆజ్ఞాపించేస్తున్నావ్—నువ్వు గీచిన గీత దాటరాదేం?"

"నీకు రావణుడితో లేచిపోవాలని ఉంది! అంతే!!"

ఇళ్లన్నీ కేవలం
టి. టి. ఇంగువ మయం
సైన్నపికె
టి టి
మిన్నకి యింగువ